క్లుప్తంగా...

బైరు రమేష్‌కు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సు ప్రదానం



ప్రొఫెసర్ కిషన్‌రావు చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందుకుంటున్న బైరు రమేష్

గన్‌ఫౌండ్రీ: స్వామి వివేకానంద అతిపెద్ద రూపురేఖల రేఖా చిత్రాన్ని గీసిన పీకాసో ది స్కూల్ వ్యవస్థాపకుడు బైరు రమేష్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.కిషన్‌రావు చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందుకున్నారు. తన కష్టానికి ప్రతిఫలం రావడం ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

క్రమ శిక్షణతో పని చేయాలి



గోల్కొండ: మజ్లిస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు క్రమ శిక్షణ ఎంతో అవసరమని క్రమ శిక్షణతో పని చేస్తేనే విజయం సాధిస్తామని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శుక్రవారం నానల్‌నగర్ డివిజన్ మజ్లిస్ సీనియర్ నాయకులు షబ్బీర్‌ఖాన్ ఆయనను కలిశారు. ఈ సందర్భంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని ఆయన సూచించారు. అనంతరం షబ్బీర్ ఖాన్ తన మేనల్లుడి వివాహ కార్డును ఆయనకు అందించారు.

అన్నదానం



అబిడ్స్: లయన్స్ భోజనాలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అన్నదానం నిర్వహించారు. నిరుపేదల కోసం శుక్రవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర బజరంగ్‌సేనా అధ్యక్షుడు ఎస్ఆర్. లక్ష్మణ్‌రావు, (లచ్చుగుప్తా), ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్ శుక్లా, ఆర్గనైజింగ్ సెక్రెటరి సునిల్ అగర్వాల్, ఎం.మనోజ్, వినిత్ యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కమల్ కిశోర్ అగర్వాల్, లయన్ మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లచ్చుగుప్తా, సూర్యప్రకాష్ శుక్లా మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు బజరంగ్‌సేనా పూర్తి సహకారం అందిస్తుందన్నారు. సమాజ సేవలో బజరంగ్ సేనా నగరంలోనే ముందుంటుందని వారన్నారు.

కోటమైసమ్మ ఆలయంలో 15 నుంచి ఉత్సవాలు



గౌలిపురా: గౌలిపురాలోని మహంకాళి మాతేశ్వరి భారతమాత, కోటమైసమ్మ ఆలయంలో ఈనెల 15 నుంచి దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర తెలిపారు. గౌలిపురాలోని ఆలయంలో గురువారం రాత్రి దసరా ఉత్సవాల నేపథ్యంలో కమిటీ సభ్యుల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు ఆలయంలో దసరా ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఇప్పటికే తగిన ఏర్పాట్లు చేశామన్నారు. మధుసూదన్ గిరి, సుమన్ కుమార్, మామిడి కృష్ణ, బి.వై.శ్రీకాంత్, సాయిబాబా, శివచంద్రగిరి, రమేశ్, రాజు, డల్లు శివ, వినోద్, విక్రమ్, రాము గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



విజయనగర్‌కాలనీ: జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ శుక్రవారం బతుకమ్మ సంబురాలు అంబురాన్నంటాయి. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్.కవితా దరియానిరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆలంగిరి రేణుకా విద్యార్థినులతో కలిసి బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. యూనివర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

వివిధ రూపాల్లో.. మాతేశ్వరి విగ్రహాల విక్రయాలు

- ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- ప్రత్యేక అలంకరణ, వివిధ రూపాల్లో మాతేశ్వరీ విగ్రహాలు
- ధూల్‌పేట్‌లో పెద్ద సంఖ్యలో విక్రయాలు



మాతేశ్వరీ విగ్రహానికి రంగులు అద్దుతున్న కళాకారుడు



జియాగూడ: ధూల్‌పేట్ కళాకారుల చేతుల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు మాతేశ్వరి విగ్రహాలు ఎంతో కళాత్మకంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఈనెల 15వ తేదీ నుంచి దేవీ శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మాతేశ్వరీ విగ్రహాలు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నాయి. ధూల్‌పేట్‌లో గణేష్ విగ్రహాలతో పాటు మాతేశ్వరీ విగ్రహాలు కూడా రూపుదిద్దుకుంటున్నాయి. ఒక ఫీటు నుంచి 20 ఫీట్ల వరకు వివిధ రూపాల్లో లభ్యమవుతున్నాయి. ధూల్‌పేటలో పలు ప్రాంతాల నుంచి మాతేశ్వరీ విగ్రహాలను కొనుగోళ్లు చేసేందుకు పెద్ద ఎత్తున మండపాల నిర్వాహకులు వస్తున్నారు. ఉత్తర భారతీయులు పెద్ద ఎత్తున శరన్నవరాత్రి వేడుకలు తొమ్మిది రోజుల పాటు మండపాల్లో మాతేశ్వరీ విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో పూజలు, అలంకరణలు, హోమాలు, దాండియా గర్బ వేడుకలు నిర్వహిస్తారు.

మాతేశ్వరీ అలంకరణ, ప్రత్యేకత..

- విగ్రహాల తయారీలో మాతేశ్వరీలకు ప్రత్యేకంగా వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలను అమరుస్తారు.
- బాంబే నుంచి దిగుమతి చేసిన ఈ ఆభరణాలు మాతేశ్వరీలకు వైభవంగా కనిపిస్తుంది.
- ముఖ్యంగా ముక్కుపుడక, కమ్మలు, జుంకాలు, నక్లెస్, గాజులు, వడ్డానం లాంటి వాటితో ప్రత్యేకంగా అలంకరిస్తారు.
- అలాగే పసుపు, ఆకుపచ్చ, కుంకుమరంగుల చీరలతో మాతేశ్వరీ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి.

ఈ ఏడాది జోరుగా విక్రయాలు..



ధూల్‌పేటలో ఈసారి వినాయక విగ్రహాలతో పాటు మాతేశ్వరి విగ్రహాలు కూడా జోరుగా అమ్ముడు పోతున్నాయి. కరోనా కారణంగా విక్రయాలు తగ్గినప్పటికి ఈ సారి జోరుగా విక్రయాలు జరుగుతున్నాయి. విగ్రహాలను పూర్తిగా అలంకరించడంతో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ధూల్‌పేట్‌లో 15 వేలకు పైగా విగ్రహాలు అమ్ముడు పోతాయి.
– వికాస్ సింగ్, ధూల్‌పేట్ కళాకారుడు

లలిత సంగీత శిఖరాలకు ప్రతిభా పురస్కారాలు



సాయిబాబా, రామాచారిని సత్కరిస్తున్న డాక్టర్ కేవీ రమణాచారి

నాంపల్లి: కలహంసి ఆర్ట్స్, సత్కళాభారతి సంస్థల సంయుక్త నిర్వహణలో పారిశ్రామికవేత్త డాక్టర్ కె.ఐ.వర ప్రసాదరెడ్డి సౌజన్యంతో లలిత సంగీత శిఖరాలైన గురుశిష్యులు పీవీ సాయిబాబా, కే.రామాచారిని వడ్డేపల్లి కలహంసి ప్రతిభా పురస్కారాలతో సత్కరించారు. ఈ సత్కార సభ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో జరిగింది. సినీ, సంగీత గీతాల రచయిత, డాక్టర్ కె.వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుశిష్యులైన సాయిబాబా, రామాచారికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం డైరెక్టర్ వి.ఉదయ శంకర్, సత్కళాభారతి సత్యనారాయణ పాల్గొన్నారు.

'బతుకమ్మ' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కవిత, నగర బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ తదితరులు

అబిడ్స్: దసరా బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటివిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగు రాష్ట్రాల ప్రజలు విశ్వవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తుండడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూకు చెందిన నగర బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

దసరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం



దసరా నిర్వహణ కమిటీ సభ్యుల సమావేశంలో ఎస్.రాజువస్తాద్ తదితరులు

గోల్కొండ: ఈ సంవత్సరం గోల్కొండ కోటలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ప్రముఖ సంఘ సేవకుడు, హిందూ సేవా సమాజ్ సభ్యుడు ఎస్.రాజువస్తాద్ అన్నారు. శుక్రవారం దసరా సమ్మేళనంపై హిందూ సేవా సమాజ్ సమావేశం గోల్కొండలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోల్కొండ కోటలో జరిగే దసరా ఉత్సవాలకు రాష్ట్రంలోని ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఈ దసరా వేడుకలు హిందూ ముస్లింల పవిత్ర స్నేహానికి అద్దం పడుతున్నాయని, గంగా జమునా సహజీబ్‌కు ఈ వేడుకలు ఒక వేదిక అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సేవ సమాజ్ అధ్యక్షుడు సర్దార్ సింగ్, నాగన్న, బాలప్రసాద్ తివారీ, శోభా పాండే, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సేవా సమితి అధ్యక్షుడు బి.శ్రీకాంత్‌చారి, నర్సింగ్‌రావు తదితరులున్నారు.

15 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

అబిడ్స్: గుడిమల్కాపూర్ త్రయంబకేశ్వర సాయి బాబా జైదుర్గ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు. గుడిమల్కాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తారు. 23వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. 15న ఆదివారం అమ్మవారు బాలాత్రిపుర సుందరీదేవి అవతారంలో, 16న సోమవారం గాయత్రి దేవిగా, 17న మంగళవారం మంగళ గౌరీదేవిగా, 18న బుధవారం అన్నపూర్ణదేవిగా, 19న గురువారం లలితా దేవిగా, 20న శుక్రవారం సరస్వతి దేవిగా, 21న శనివారం మహాలక్ష్మీ దేవిగా, 22న ఆదివారం దుర్గాదేవిగా, 23న సోమవారం మహిసాసురమర్దిని దేవిగా అమ్మవారిని పలు అలంకారల్లో పూజలు చేస్తామన్నారు. 20న అమ్మవారి జాగరణ, 22న బతుకమ్మ వేడుకలు, దాండియా వేడుకలు ఆలయంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

నియామకం

చాంద్రాయణగుట్ట: బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలిగా వి.లక్ష్మీకళ నియమితులయ్యారు. చాంద్రాయణగుట్టలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.హరినాథ్ ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలలకు అన్ని రకాల న్యాయం జరిగేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఫలాలు ఆయా వర్గాలకు సముచితంగా దక్కాల్సిన అవసరం ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదిక చాంద్రాయణగుట్ట మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ కుమారీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రాన్ని అందుకుంటున్న లక్ష్మీకళ

మేరు కులస్థులకు అవకాశం ఇవ్వండి



మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన పోల్కం శ్రీనివాస్

అబిడ్స్: మేరు కులస్తులకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చి అవకాశం కల్పించాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మేరు యువజన సంఘం సీనియర్ నాయకుడు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మాణిక్‌రావు ఠాక్రేకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఎల్బీనగర్ నుంచి తనకు టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని పేర్కొన్నారు. మేరు కులస్తులకు అసెంబ్లీలో అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దేవర కరుణాకర్‌కు ఘన నివాళి

గోల్కొండ: గుడిమల్కాపూర్ డివిజన్ దివంగత కార్పొరేటర్ దేవర కరుణాకర్‌కు శుక్రవారం గుడిమల్కాపూర్‌లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం దేవర వంశీ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలికలకు పోషకపదార్థాలు అందించారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ..కరుణాకర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, సందేష్‌యాదవ్, రాధాకృష్ణ, శ్రీకాంత్‌సాగర్, నామా యాదగిరి, నాగరాజు, వెంకటేష్ తదితరులున్నారు.

తెలుగు వర్సిటీ సాహితీ పురస్కార గ్రహీతలు వీరే..

నాంపల్లి: తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2021వ సంవత్సరానికి సాహితీ పురస్కారాలను ప్రకటించింది. పద్య కవితా ప్రక్రియలో డాక్టర్ మాడగుల అనిల్ కుమార్ (శ్రీ గిరిజా కళ్యాణం), వచన కవితా ప్రక్రియలో తండా హరీష్ గౌడ్(ఇన్‌బాక్స్), బాల సాహిత్యంలో మాచిరాజు కామేశ్వరరావు (పాపిష్టి డబ్బు), కథానికా ప్రక్రియలో అల్లాడి శ్రీనివాస్(ఎడారిపూలు), నవలా ప్రక్రియలో అట్టాడ అప్పల నాయుడు (బహుళ), సాహిత్య విమర్శలో కేపీ అశోక్ కుమార్ (తెలుగు నవల ప్రయోగ వైవిధ్యం), నాటకంలో ఎస్.డి.వి.అజీజ్ (తుర్రేబాజ్ ఖాన్), అనువాద సాహిత్యంలో స్వర్ణ కిలారి(లిప్త కాలపు స్వప్నం), వచన రచనల విభాగంలో కోడం పవన్‌కుమార్(కరోనా లాక్‌డౌన్.360), రచయిత్రి ఉత్తమ గ్రంథం విభాగంలో విజయ భండారు(గణిక) గ్రంథాలు సాహితీ పురస్కారానికి ఎంపికయ్యాయని వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు తెలియజేశారు. వీరికి హైదరాబాద్ నాంపల్లి ప్రాంగణంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో పురస్కారాలు ప్రదానం చేస్తామని తెలిపారు. పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ.20,116 నగదును అందజేసి సత్కరిస్తామని తెలిపారు.

స్టూడెంట్ మ్యానిఫెస్టో విడుదల

దూద్‌బౌలీ: ఈసారి జరిగే ఎన్నికల సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటు పడే విధంగా పార్టీల మ్యానిఫెస్టోలుండాలని కోరుతూ స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ఐఓ) ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఎస్ఐఓ ఆధ్వర్యంలో రూపొందించిన స్టూడెంట్ మ్యానిఫెస్టోను చెత్తాబజార్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోఠారి కమిషన్ సిఫారసుల మేరకు విద్యకు బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హఫీజ్, ఫరాజ్ అహ్మద్, అబ్దుల్ రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో వ్యక్తికి 9 నెలల జైలు



హైదర్ అలీ

దూద్‌బౌలీ: దొంగతనం కేసులో నిందితుడికి రూ.100 జరిమానాతో పాటు 9 నెలల సాధారణ జైలు శిక్ష పడినట్లు చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. యాకుత్‌పురా గంగానగర్‌కు చెందిన హైదర్ అలీ(24) 2014 జనవరి 12 తెల్లవారు జామున చేలాపురాలోని జానకిరాంకు చెందిన దుకాణం షట్టర్ తాళాలు పగుల గొట్టి రూ.80 వేలు ఖరీదు చేసే 3 కిలోల వెండిని తస్కరించి పారిపోయాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించగా.. దాదాపు పదేళ్లకు నిందితుడికి శిక్ష పడింది. నాంపల్లిలోని 16వ సీఎంఎం కోర్టు న్యాయమూర్తి నిందితుడికి 9 నెలల జైలు శిక్షతో పాటు రూ.100 జరిమానా విధించినట్లు తెలిపారు.

కార్వాన్‌లో హ్యాట్రిక్ విజయంపై మజ్లిస్ గురి

జంగ్ 2023 తెలంగాణ

గోల్కొండ: కార్వాన్‌లో మజ్లిస్ హ్యాట్రిక్ విజయంపై గురిపెట్టింది. నగరంలో మజ్లిస్‌కు గట్టి పట్టున్న నియోజకవర్గాల్లో కార్వాన్ ఒకటి. ఎన్నికల ప్రకటన వెలువడక ముందు నుంచే ఆ పార్టీ కార్వాన్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభించింది. స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ ప్రతినిత్యం పాదయాత్రలు చేస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు. మజ్లిస్ చేసిన పనులను వివరిస్తూ మజ్లిస్ ప్రజల పార్టీ అంటూ ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కుల సంఘాల వారితో మజ్లిస్ వారు సమావేశాలు నిర్వహిస్తూ పకడ్బందీగా ఓటర్లపై తమ పట్టు జారకుండా చర్యలు తీసుకుంటున్నారు.

- ఈ నియోజకవర్గంలో 1999 సంవత్సరం వరకు బీజేపీ గెలుస్తూ వచ్చింది. అప్పటి ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి మూడు దఫాలుగా కార్వాన్ నుంచి విజయం సాధించారు. 1999లో అప్పట్లో బీజేపీలో యువ నాయకుడిగా ఉన్న ఇప్పటి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అయితే అప్పట్లో ఆయన విజయం సాధించలేకపోయారు. ఆ ఎన్నికల తర్వాత వరుసగా మజ్లిస్ మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించింది. 4వ సారి కూడా ప్రస్తుత ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ గెలుపొంది గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఆయన గెలిచారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన దాదాపు 48 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
- ప్రస్తుతం కార్వాన్ నియోజకవర్గంలో ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థిని ప్రకటించలేదు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. అయితే ఈ రోడ్డు పార్టీల మధ్య ఉన్న స్నేహబంధంతో బీఆర్ఎస్ అభ్యర్థి కేవలం నామమాత్రంగా తమ అభ్యర్థిని నిలబెట్టిందన్న వార్తలు జోరుగా ప్రచారంలో ఉన్నాయి. ఏదేమైనా మజ్లిస్ సిట్టింగ్ ఎమ్మెల్యేకు గానీ ఇతరులకు గానీ టికెట్ కేటాయించిన కూడా మజ్లిస్ అభ్యర్థే గెలవడం ఖాయమని పలువురు అంటున్నారు. సిట్టింగ్ అభ్యర్థి టికెట్ సాధించి గెలిస్తే ఆయన హ్యాట్రిక్ విజయం సాధించిన వారుగా నిలుస్తారు. అదే విధంగా మళ్లీ ఈ సారి గెలిస్తే మజ్లిస్ డబుల్ హ్యాట్రిక్ సాధించినట్లు అవుతుంది.

తెలంగాణలో బీఆర్ఎస్ విజయం ఖాయం



కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ

లంగర్‌హౌజ్: తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ఆ పార్టీ కార్వాన్ నియోజకవర్గం అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. శుక్రవారం లక్ష్మీనగర్ చౌరస్తా వద్ద కార్వాన్ బీఆర్ఎస్ హడ్‌హక్ కమిటీ సభ్యుడు కె.శేఖర్‌రెడ్డి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లంగర్‌హౌజ్‌కు సంబంధించిన అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు అవుతున్న సంక్షేమ పథకాల వల్ల పేద, బడుగు వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరాయని ఆయన అన్నారు. ఈసారి కార్వాన్‌లో తాను మంచి మెజార్టీతో విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. లంగర్‌హౌజ్ డివిజన్‌కు సంబంధించిన బూత్ ఇన్‌చార్జీలకు వచ్చే వారం శిక్షణ ఇస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చంద్రకాంత్, బి.చందు తదితరులున్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు షాహబాజ్ ఖాన్

శాలిబండ: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు షాహబాజ్ ఖాన్ అన్నారు. శాలిబండ డివిజన్‌లోని ఖాజీపురాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.నిరంజన్ ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షాహబాజ్ ఖాన్ మాట్లాడుతూ.. ఈసారి తాను చార్మినార్ నియోజకవర్గం పోటీ చేసేందుకు టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు. తనకే టికెట్ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూసా ఖాసిం, మీర్ అసద్ అలీ, రఫిక్ అహ్మద్, సిరాజ్ ఖాన్, మహ్మద్ రియాజ్, మీర్ హుస్సేన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి గర్బా దాండియా వేడుకలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గోవింద్‌రాఠి, సత్తేందర్, గంగాధర్‌రావు, హన్మంతరావు

అబిడ్స్: రాజస్థానీ ప్రగతి సమాజ్ ఎగ్జిబిషన్ సొసైటీ, ఎకనామిక్ కమిటీల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దసరా గర్బా దాండియా వేడుకలను ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు చీఫ్ కన్వీనర్ గోవింద్‌రాఠి, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్తేందర్, కార్యదర్శి హన్మంతరావు, ఎకనామిక్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్‌రావు వెల్లడించారు. శుక్రవారం ఎగ్జిబిషన్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..ఈనెల 22వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రివేళ 8 నుంచి 12 గంటల వరకు దాండియా వేడుకలు పెద్ద ఎత్తున చేపడుతామన్నారు. దసరా వేడుకలతో ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ చాలా సంవత్సరాలుగా రాజస్థానీ ప్రగతి సమాజ్‌తో కలిసి ఈ వేడుకలు నిర్వహిస్తుందన్నారు. దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 24న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో రావణ దహనం, శమి పూజ, శ్రీరామ పట్టాభిషకం ఉంటుందన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ కార్యదర్శి జీవీ రంగారెడ్డి, కమల్‌నారాయణ అగర్వాల్, గిరిధర్‌లాల్ దాగా, సొసైటీ కార్యదర్శి ఏనుగుల రాజేందర్, వినయ్‌కుమార్ ముదిరాజ్, డాక్టర్ టీఎస్.వంశీ తిలక్, మనోజ్ జైస్వాల్, సుమిత్‌రాఠి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి



మాట్లాడుతున్న దిలీప్‌రెడ్డి

చార్మినార్: ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని సమాచార శాఖ మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సోషల్ సైన్సెస్ విభాగం, ప్రకాషం ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో శుక్రవారం భారత దేశంలో ఎన్నికల సంస్కరణలు–ఓటరు బాధ్యత అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యం ప్రజల నుంచి దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించే నాయకులకు ఎట్టిపరిస్థితుల్లో ఓట్లు వేయరాదన్నారు. ప్రస్తుతం పాలిటిక్స్ ఒక పెట్టుబడిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, డాక్టర్ ఏలూరు యాదయ్య, ఉమామహేశ్వర రావు, డాక్టర్ శంకర్‌కుమార్, డాక్టర్ క్రిష్ణవేణి, డాక్టర్ నీరజ, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌నెట్‌ను జాగ్రత్తగా వాడుకోవాలి



కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో బ్రోచర్ విడుదల చేసి ప్రచారం ప్రారంభించిన దృశ్యం

జియాగూడ: ఇంటర్‌నెట్‌ను జాగ్రత్తగా వాడుకోవాలని, లేని పక్షంలో క్రైమ్ కార్నర్‌లో ఇరుక్కుపోయే ప్రమాదం ఉందని సోషల్ మొబిలైజర్ యమునా అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్ట్ బాలిక విద్యా కార్యక్రమంలో భాగంగా సైబర్ సేఫ్టీ అనే అంశంపై పది రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సబ్జిమండి స్కూల్, వివిధ కమ్యూనిటీలలో ఆటో ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రామ్ అసోసియేట్ ఎం.లక్ష్మయ్య, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

బైరు రమేష్‌కు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రదానం



ప్రొఫెసర్ కిషన్‌రావు చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందుకుంటున్న బైరు రమేష్

గన్‌ఫౌండ్రీ: స్వామి వివేకానంద అతిపెద్ద రూపురేఖల రేఖా చిత్రాన్ని గీసిన పీకాసో ది స్కూల్ వ్యవస్థాపకుడు బైరు రమేష్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.కిషన్‌రావు చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందుకున్నారు. తన కష్టానికి ప్రతిఫలం రావడం ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

క్రమ శిక్షణతో పని చేయాలి



గోల్కొండ: మజ్లిస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు క్రమ శిక్షణ ఎంతో అవసరమని క్రమ శిక్షణతో పని చేస్తేనే విజయం సాధిస్తామని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శుక్రవారం నానల్‌నగర్ డివిజన్ మజ్లిస్ సీనియర్ నాయకులు షబ్బీర్‌ఖాన్ ఆయనను కలిశారు. ఈ సందర్భంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని ఆయన సూచించారు. అనంతరం షబ్బీర్ ఖాన్ తన మేనల్లుడి వివాహ కార్డును ఆయనకు అందించారు.

అన్నదానం



అబిడ్స్: లయన్స్ భోజనాలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అన్నదానం నిర్వహించారు. నిరుపేదల కోసం శుక్రవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర బజరంగ్‌సేనా అధ్యక్షుడు ఎస్ఆర్.లక్ష్మణ్‌రావు, (లచ్చుగుప్తా), ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్ శుక్లా, ఆర్గనైజింగ్ సెక్రెటరి సునిల్ అగర్వాల్, ఎం.మనోజ్, వినిత్ యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కమల్ కిశోర్ అగర్వాల్, లయన్ మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లచ్చుగుప్తా, సూర్యప్రకాష్ శుక్లా మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు బజరంగ్‌సేనా పూర్తి సహకారం అందిస్తుందన్నారు. సమాజ సేవలో బజరంగ్ సేనా నగరంలోనే ముందుంటుందని వారన్నారు.

కోటమైసమ్మ ఆలయంలో 15 నుంచి ఉత్సవాలు



గౌలిపురా: గౌలిపురాలోని మహంకాళి మాతేశ్వరి భారతమాత, కోటమైసమ్మ ఆలయంలో ఈనెల 15 నుంచి దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర తెలిపారు. గౌలిపురాలోని ఆలయంలో గురువారం రాత్రి దసరా ఉత్సవాల నేపథ్యంలో కమిటీ సభ్యుల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు ఆలయంలో దసరా ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఇప్పటికే తగిన ఏర్పాట్లు చేశామన్నారు. మధుసూదన్ గిరి, సుమన్ కుమార్, మామిడి కృష్ణ, బి.వై.శ్రీకాంత్, సాయిబాబా, శివచంద్రగిరి, రమేష్, రాజు, డల్లు శివ, వినోద్, విక్రమ్, రాము గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



విజయనగర్‌కాలనీ: జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ శుక్రవారం బతుకమ్మ సంబురాలు అంబురాన్నంటాయి. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.కవితా దరియానిరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆలంగిరి రేణుకా విద్యార్థినులతో కలిసి బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. యూనివర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

వివిధ రూపాల్లో..

మాతేశ్వరి విగ్రహాల విక్రయాలు

- ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- ప్రత్యేక అలంకరణ, వివిధ రూపాల్లో మాతేశ్వరీ విగ్రహాలు
- ధూల్‌పేట్‌లో పెద్ద సంఖ్యలో విక్రయాలు



మాతేశ్వరీ విగ్రహానికి రంగులు అద్దుతున్న కళాకారుడు



జియాగూడ: ధూల్‌పేట్ కళాకారుల చేతుల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు మాతేశ్వరి విగ్రహాలు ఎంతో కళాత్మకంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఈనెల 15వ తేదీ నుంచి దేవీ శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మాతేశ్వరీ విగ్రహాలు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నాయి. ధూల్‌పేట్‌లో గణేష్ విగ్రహాలతో పాటు మాతేశ్వరీ విగ్రహాలు కూడా రూపుదిద్దుకుంటున్నాయి. ఒక ఫీటు నుంచి 20 ఫీట్ల వరకు వివిధ రూపాల్లో లభ్యమవుతున్నాయి. ధూల్‌పేటలో పలు ప్రాంతాల నుంచి మాతేశ్వరీ విగ్రహాలను కొనుగోళ్లు చేసేందుకు పెద్ద ఎత్తున మండపాల నిర్వాహకులు వస్తున్నారు. ఉత్తర భారతీయులు పెద్ద ఎత్తున శరన్నవరాత్రి వేడుకలు తొమ్మిది రోజుల పాటు మండపాల్లో మాతేశ్వరీ విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో పూజలు, అలంకరణలు, హోమాలు, దాండియా గర్బ వేడుకలు నిర్వహిస్తారు.

ఈ ఏడాది జోరుగా విక్రయాలు..



ధూల్‌పేటలో ఈసారి వినాయక విగ్రహాలతో పాటు మాతేశ్వరి విగ్రహాలు కూడా జోరుగా అమ్ముడు పోతున్నాయి. కరోనా కారణంగా విక్రయాలు తగ్గినప్పటికి ఈ సారి జోరుగా విక్రయాలు జరుగుతున్నాయి. విగ్రహాలను పూర్తిగా అలంకరించడంతో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ధూల్‌పేట్‌లో 15 వేలకు పైగా విగ్రహాలు అమ్ముడు పోతాయి.

– వికాస్ సింగ్, ధూల్‌పేట్ కళాకారుడు

మాతేశ్వరీ అలంకరణ, ప్రత్యేకత..

- విగ్రహాల తయారీలో మాతేశ్వరీలకు ప్రత్యేకంగా వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలను అమరుస్తారు.
- బాంబే నుంచి దిగుమతి చేసిన ఈ ఆభరణాలు మాతేశ్వరీలకు వైభవంగా కనిపిస్తుంది.
- ముఖ్యంగా ముక్కుపుడక, కమ్మలు, జుంకాలు, నక్లెస్, గాజులు, వడ్డానం లాంటి వాటితో ప్రత్యేకంగా అలంకరిస్తారు.
- అలాగే పసుపు, ఆకుపచ్చ, కుంకుమరంగుల చీరలతో మాతేశ్వరీ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి.

లలిత సంగీత శిఖరాలకు ప్రతిభా పురస్కారాలు



సాయిబాబా, రామాచారిని సత్కరిస్తున్న డాక్టర్ కేవీ రమణాచారి

నాంపల్లి: కలహంసి ఆర్ట్స్, సత్కళాభారతి సంస్థల సంయుక్త నిర్వహణలో పారిశ్రామికవేత్త డాక్టర్ కె.ఐ.వర ప్రసాదరెడ్డి సౌజన్యంతో లలిత సంగీత శిఖరాలైన గురుశిష్యులు పీవీ సాయిబాబా, కే.రామాచారిని వడ్డేపల్లి కలహంసి ప్రతిభా పురస్కారాలతో సత్కరించారు. ఈ సత్కార సభ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో జరిగింది. సినీ, సంగీత గీతాల రచయిత, డాక్టర్ కె.వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుశిష్యులైన సాయిబాబా, రామాచారికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం డైరెక్టర్ వి.ఉదయ శంకర్, సత్కళాభారతి సత్యనారాయణ పాల్గొన్నారు.

'బతుకమ్మ' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కవిత, నగర బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ తదితరులు

అబిడ్స్: దసరా బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగు రాష్ట్రాల ప్రజలు విశ్వవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తుండడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూకు చెందిన నగర బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

దసరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం



దసరా నిర్వహణ కమిటీ సభ్యుల సమావేశంలో ఎస్.రాజువస్తాద్ తదితరులు

గోల్కొండ: ఈ సంవత్సరం గోల్కొండ కోటలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ప్రముఖ సంఘ సేవకుడు, హిందూ సేవా సమాజ్ సభ్యుడు ఎస్.రాజువస్తాద్ అన్నారు. శుక్రవారం దసరా సమ్మేళనంపై హిందూ సేవా సమాజ్ సమావేశం గోల్కొండలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోల్కొండ కోటలో జరిగే దసరా ఉత్సవాలకు రాష్ట్రంలోని ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఈ దసరా వేడుకలు హిందూ ముస్లింల పవిత్ర స్నేహానికి అద్దం పడుతున్నాయని, గంగా జమునా సహజీబ్‌కు ఈ వేడుకలు ఒక వేదిక అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సేవ సమాజ్ అధ్యక్షుడు సర్దార్ సింగ్, నాగన్న, బాలప్రసాద్ తివారీ, శోభా పాండే, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సేవా సమితి అధ్యక్షుడు బి.శ్రీకాంత్‌చారి, నర్సింగ్‌రావు తదితరులున్నారు.

15 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

అబిడ్స్: గుడిమల్కాపూర్ త్రయంబకేశ్వర సాయి బాబా జైదుర్గ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు. గుడిమల్కాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తారు. 23వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. 15న ఆదివారం అమ్మవారు బాలాత్రిపుర సుందరీదేవి అవతారంలో, 16న సోమవారం గాయత్రి దేవిగా, 17న మంగళవారం మంగళ గౌరీదేవిగా, 18న బుధవారం అన్నపూర్ణదేవిగా, 19న గురువారం లలితా దేవిగా, 20న శుక్రవారం సరస్వతి దేవిగా, 21న శనివారం మహాలక్ష్మీ దేవిగా, 22న ఆదివారం దుర్గాదేవిగా, 23న సోమవారం మహిసాసురమర్దిని దేవిగా అమ్మవారిని పలు అలంకారల్లో పూజలు చేస్తామన్నారు. 20న అమ్మవారి జాగరణ, 22న బతుకమ్మ వేడుకలు, దాండియా వేడుకలు ఆలయంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

నియామకం

చాంద్రాయణగుట్ట: బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలిగా వి.లక్ష్మీకళ నియమితులయ్యారు. చాంద్రాయణగుట్టలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.హరినాథ్ ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలలకు అన్ని రకాల న్యాయం జరిగేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఫలాలు ఆయా వర్గాలకు సముచితంగా దక్కాల్సిన అవసరం ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదిక చాంద్రాయణగుట్ట మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ కుమారీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రాన్ని అందుకుంటున్న లక్ష్మీకళ

మేరు కులస్థులకు అవకాశం ఇవ్వండి



మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన పోల్కం శ్రీనివాస్

అబిడ్స్: మేరు కులస్థులకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చి అవకాశం కల్పించాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మేరు యువజన సంఘం సీనియర్ నాయకుడు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మాణిక్‌రావు ఠాక్రేకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఎల్బీనగర్ నుంచి తనకు టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని పేర్కొన్నారు. మేరు కులస్థులకు అసెంబ్లీలో అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దేవర కరుణాకర్‌కు ఘన నివాళి

గోల్కొండ: గుడిమల్కాపూర్ డివిజన్ దివంగత కార్పొరేటర్ దేవర కరుణాకర్‌కు శుక్రవారం గుడిమల్కాపూర్‌లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం దేవర వంశీ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలికలకు పోషకపదార్థాలు అందించారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ..కరుణాకర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, సందేష్‌యాదవ్, రాధాకృష్ణ, శ్రీకాంత్‌సాగర్, నామా యాదగిరి, నాగరాజు, వెంకటేష్ తదితరులున్నారు.

తెలుగు వర్సిటీ సాహితీ పురస్కార గ్రహీతలు వీరే..

నాంపల్లి: తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2021వ సంవత్సరానికి సాహితీ పురస్కారాలను ప్రకటించింది. పద్య కవితా ప్రక్రియలో డాక్టర్ మాడగుల అనిల్ కుమార్ (శ్రీ గిరిజా కళ్యాణం), వచన కవితా ప్రక్రియలో తండా హరీష్ గౌడ్(ఇన్‌బాక్స్), బాల సాహిత్యంలో మాచిరాజు కామేశ్వరరావు (పాపిష్టి డబ్బు), కథానికా ప్రక్రియలో అల్లాడి శ్రీనివాస్(ఎడారిపూలు), నవలా ప్రక్రియలో అట్టాడ అప్పల నాయుడు (బహుళ), సాహిత్య విమర్శలో కేపీ అశోక్ కుమార్ (తెలుగు నవల ప్రయోగ వైవిధ్యం), నాటకంలో ఎస్.డి.వి.అజీజ్ (తుర్రేబాజ్ ఖాన్), అనువాద సాహిత్యంలో స్వర్ణ కిలారి(లిప్త కాలపు స్వప్నం), వచన రచనల విభాగంలో కోడం పవన్‌కుమార్(కరోనా లాక్‌డౌన్.360), రచయిత్రి ఉత్తమ గ్రంథం విభాగంలో విజయ భండారు(గణిక) గ్రంథాలు సాహితీ పురస్కారానికి ఎంపికయ్యాయని వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు తెలియజేశారు. వీరికి హైదరాబాద్ నాంపల్లి ప్రాంగణంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో పురస్కారాలు ప్రదానం చేస్తామని తెలిపారు. పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ.20,116 నగదును అందజేసి సత్కరిస్తామని తెలిపారు.

స్టూడెంట్ మ్యానిఫెస్టో విడుదల

దూద్‌బౌలీ: ఈసారి జరిగే ఎన్నికల సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటు పడే విధంగా పార్టీల మ్యానిఫెస్టోలుండాలని కోరుతూ స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ఐఓ) ప్రతినిదులు డిమాండ్ చేశారు. ఎస్ఐఓ ఆధ్వర్యంలో రూపొందించిన స్టూడెంట్ మ్యానిఫెస్టోను చెత్తాబజార్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోఠారి కమిషన్ సిఫారసుల మేరకు విద్యకు బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హఫీజ్, ఫరాజ్ అహ్మద్, అబ్దుల్ రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో వ్యక్తికి 9 నెలల జైలు



హైదర్ అలీ

దూద్‌బౌలీ: దొంగతనం కేసులో నిందితుడికి రూ.100 జరిమానాతో పాటు 9 నెలల సాధారణ జైలు శిక్ష పడినట్లు చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. యాకుత్‌పురా గంగానగర్‌కు చెందిన హైదర్ అలీ(24) 2014 జనవరి 12 తెల్లవారుజామున చేలాపురాలోని జానకిరాంకు చెందిన దుకాణం షట్టర్ తాళాలు పగుల గొట్టి రూ.80 వేలు ఖరీదు చేసే 3 కిలోల వెండిని తస్కరించి పారిపోయాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించగా.. దాదాపు పదేళ్లకు నిందితుడికి శిక్ష పడింది. నాంపల్లిలోని 16వ సీఎంఎం కోర్టు న్యాయమూర్తి నిందితుడికి 9 నెలల జైలు శిక్షతో పాటు రూ.100 జరిమానా విధించినట్లు తెలిపారు.

కార్వాన్‌లో హ్యాట్రిక్ విజయంపై మజ్లిస్ గురి

జంగ్ తెలంగాణ 2023

గోల్కొండ: కార్వాన్‌లో మజ్లిస్ హ్యాట్రిక్ విజయంపై గురిపెట్టింది. నగరంలో మజ్లిస్‌కు గట్టి పట్టున్న నియోజకవర్గాల్లో కార్వాన్ ఒకటి. ఎన్నికల ప్రకటన వెలువడక ముందు నుంచే ఆ పార్టీ కార్వాన్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభించింది. స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ ప్రతినిత్యం పాదయాత్రలు చేస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు. మజ్లిస్ చేసిన పనులను వివరిస్తూ మజ్లిస్ ప్రజల పార్టీ అంటూ ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కుల సంఘాల వారితో మజ్లిస్ వారు సమావేశాలు నిర్వహిస్తూ పకడ్బందీగా ఓటర్లపై తమ పట్టు జారకుండా చర్యలు తీసుకుంటున్నారు.

- ఈ నియోజకవర్గంలో 1999 సంవత్సరం వరకు బీజేపీ గెలుస్తూ వచ్చింది. అప్పటి ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి మూడు దఫాలుగా కార్వాన్ నుంచి విజయం సాధించారు. 1999లో అప్పట్లో బీజేపీలో యువ నాయకుడిగా ఉన్న ఇప్పటి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అయితే అప్పట్లో ఆయన విజయం సాధించలేకపోయారు. ఆ ఎన్నికల తర్వాత వరుసగా మజ్లిస్ మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించింది. 4వ సారి కూడా ప్రస్తుత ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ గెలుపొంది గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఆయన గెలిచారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన దాదాపు 48 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
- ప్రస్తుతం కార్వాన్ నియోజకవర్గంలో ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థిని ప్రకటించలేదు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. అయితే ఈ రెండు పార్టీల మధ్య ఉన్న స్నేహబంధంతో బీఆర్ఎస్ అభ్యర్థి కేవలం నామమాత్రంగా తమ అభ్యర్థిని నిలబెట్టిందన్న వార్తలు జోరుగా ప్రచారంలో ఉన్నాయి. ఏదేమైనా మజ్లిస్ సిట్టింగ్ ఎమ్మెల్యేకు గానీ ఇతరులకు గానీ టికెట్ కేటాయించిన కూడా మజ్లిస్ అభ్యర్థే గెలవడం ఖాయమని పలువురు అంటున్నారు. సిట్టింగ్ అభ్యర్థి టికెట్ సాధించి గెలిస్తే ఆయన హ్యాట్రిక్ విజయం సాధించిన వారుగా నిలుస్తారు. అదే విధంగా మళ్లీ ఈ సారి గెలిస్తే మజ్లిస్ డబుల్ హ్యాట్రిక్ సాధించినట్లు అవుతుంది.

తెలంగాణలో బీఆర్ఎస్ విజయం ఖాయం



కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ

లంగర్‌హౌజ్: తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ఆ పార్టీ కార్వాన్ నియోజకవర్గం అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. శుక్రవారం లక్ష్మీనగర్ చౌరస్తా వద్ద కార్వాన్ బీఆర్ఎస్ హడ్‌హక్ కమిటీ సభ్యుడు కె.శేఖర్‌రెడ్డి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లంగర్‌హౌజ్‌కు సంబంధించిన అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు అవుతున్న సంక్షేమ పథకాల వల్ల పేద, బడుగు వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరాయని ఆయన అన్నారు. ఈసారి కార్వాన్‌లో తాను మంచి మెజార్టీతో విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. లంగర్‌హౌజ్ డివిజన్‌కు సంబంధించిన బూత్ ఇన్‌చార్జీలకు వచ్చే వారం శిక్షణ ఇస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చంద్రకాంత్, బి.చందు తదితరులున్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు షాహబాజ్ ఖాన్

శాలిబండ: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు షాహబాజ్ ఖాన్ అన్నారు. శాలిబండ డివిజన్‌లోని ఖాజీపురాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.నిరంజన్ ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షాహబాజ్ ఖాన్ మాట్లాడుతూ.. ఈసారి తాను చార్మినార్ నియోజకవర్గం పోటీ చేసేందుకు టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు. తనకే టికెట్ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూసా ఖాసిం, మీర్ అసద్ అలీ, రఫిక్ అహ్మద్, సిరాజ్ ఖాన్, మహ్మద్ రియాజ్, మీర్ హుస్సేన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి గర్బా దాండియా వేడుకలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గోవింద్‌రాఠి, సత్తేందర్, గంగాధర్‌రావు, హన్మంతరావు

అబిడ్స్: రాజస్థానీ ప్రగతి సమాజ్ ఎగ్జిబిషన్ సొసైటీ, ఎకనామిక్ కమిటీల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దసరా గర్బా దాండియా వేడుకలను ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు చీఫ్ కన్వీనర్ గోవింద్‌రాఠి, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్తేందర్, కార్యదర్శి హన్మంతరావు, ఎకనామిక్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్‌రావు వెల్లడించారు. శుక్రవారం ఎగ్జిబిషన్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..ఈనెల 22వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రివేళ 8 నుంచి 12 గంటల వరకు దాండియా వేడుకలు పెద్ద ఎత్తున చేపడుతామన్నారు. దసరా వేడుకలతో ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ చాలా సంవత్సరాలుగా రాజస్థానీ ప్రగతి సమాజ్‌తో కలిసి ఈ వేడుకలు నిర్వహిస్తుందన్నారు. దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 24న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో రావణ దహనం, శమి పూజ, శ్రీరామ పట్టాభిషేకం ఉంటుందన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ కార్యదర్శి జీవీ రంగారెడ్డి, కమల్‌నారాయణ అగర్వాల్, గిరిధర్‌లాల్ దాగా, సొసైటీ కార్యదర్శి ఏనుగుల రాజేందర్, వినయ్‌కుమార్ ముదిరాజ్, డాక్టర్ టీఎస్.వంశీ తిలక్, మనోజ్ జైస్వాల్, సుమిత్‌రాఠి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి



మాట్లాడుతున్న దిలీప్‌రెడ్డి

చార్మినార్: ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని సమాచార శాఖ మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సోషల్ సాన్సెస్ విభాగం, ప్రకాషం ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో శుక్రవారం భారత దేశంలో ఎన్నికల సంస్కరణలు–ఓటరు బాధ్యత అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యం ప్రజల నుంచి దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించే నాయకులకు ఎట్టిపరిస్థితుల్లో ఓట్లు వేయరాదన్నారు. ప్రస్తుతం పాలిటిక్స్ ఒక పెట్టుబడిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, డాక్టర్ ఏలూరు యాదయ్య, ఉమామహేశ్వర రావు, డాక్టర్ శంకర్‌కుమార్, డాక్టర్ క్రిష్ణవేణి, డాక్టర్ నీరజ, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌నెట్‌ను జాగ్రత్తగా వాడుకోవాలి



కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో బ్రోచర్ విడుదల చేసి ప్రచారం ప్రారంభించిన దృశ్యం

జియాగూడ: ఇంటర్‌నెట్‌ను జాగ్రత్తగా వాడుకోవాలని, లేని పక్షంలో క్రైమ్ కార్నర్‌లో ఇరుక్కుపోయే ప్రమాదం ఉందని సోషల్ మొబిలైజర్ యమునా అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్ట్ బాలిక విద్యా కార్యక్రమంలో భాగంగా సైబర్ సేఫ్టీ అనే అంశంపై పది రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సబ్జిమండి స్కూల్, వివిధ కమ్యూనిటీలలో ఆటో ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రామ్ అసోసియేట్ ఎం.లక్ష్మయ్య, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.